కంపుకొడుతున్న కాలనీలు



శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలోని ప్రధాన రోడ్లపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీరు

శామీర్‌పేట, ఫిబ్రవరి 6 : గ్రామీణ ప్రాంతాల్లో కాలనీలు కంపు కొడుతున్నాయి. పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు, మురికి కాలువలుగా దర్శనమిస్తున్నాయి. కాలనీల రోడ్లలతో మా కొద్దురో ఈ పాలన అంటూ ప్రజలు విసిగిపోతున్నారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలోని ప్రధాన దారి ప్రజలకు ఇబ్బందికరంగా, మురికి నీటి ప్రవాహంతో కంపు కొడుతుంది. అలియాబాద్-లాల్‌గడి మలక్‌పేట గ్రామాల మధ్య నిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలతో ఈ రోడ్డు బిజిగా ఉంటుంది. ఈ మధ్యకాలంలో డ్రైనేజీ సమస్య ఎక్కువ కావడంతో డ్రైనేజీలు ఉప్పొంగుతు రోడ్లపై ప్రవహిస్తుంది. మురికి నీటి ప్రవాహంతో రోడ్డు మొత్తం జలమయం కావడంతో పాటు తీవ్రమైనా దుర్వాసన వెదజల్లుతుంది. ఈ విషయంపై గ్రామ స్థాయి అధికారులకు పలుమార్లు వివరించినా ఎలాంటి ప్రయోజనం లేదంటున్నారు. ఈ మురుగు నీటి సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

చెత్తకు ఆవాసం బీజేఆర్‌నగర్

బీజేఆర్‌నగర్ ప్రధాన రహదారి పక్కనే మరో డంపింగ్‌యార్డ్‌లా మారిన దుస్థితి

జవహర్‌నగర్, ఫిబ్రరరి 6: జవహర్‌నగర్ కార్పొరే షన్ పరిధిలోని బీజేఆర్‌నగర్‌కాలనీ చెత్తకు ఆవాసంగా నిలుస్తుంది. ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో స్థానిక కాలనీవాసులు, వాహనదారులు చెత్తను పడేయడంతో మరో డంపిం గ్‌యార్డ్‌లా మా రింది.అక్కడినుంచి వెళ్లే వాహనదారులు ముక్కును మూసికొని ప్రయాణం చేయాల్సిందే. పాలకవర్గం పాలన ముగిసి 10 రోజులు గడుస్తున్నా ప్రత్యేక అధికారుల జాడ ఎక్కడ కనిపిస్తలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేక అధికారులు పట్టించుకొని చెత్తను వెంటనే తొలగించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

ఇంట్లో ఉండలేని పరిస్థితి

ఈ మురుగునీటి కారణంగా ఇంట్లో ఉండలేని పరిస్థితి వచ్చింది. ప్రతి రోజు రోడ్లపై మురికి నీరు పారుతున్నది. ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదు. ఆ నీళ్లు తొక్కుకుంట ఇంట్ల పోతున్నాం. గాలి వచ్చిందంటే చాలు కంపువాసన తట్టుకోలేక పోతున్నాం. -జనార్దన్, అలియాబాద్.

పరిపాలన బాగాలేదు

పరిపాలన వ్యవస్థ భాగా లేదు. సమస్యలను పట్టించుకునేటోళ్లు లేక ఇబ్బందులు ఉపడుతున్నాం. అధికారుల చుట్టు తిరుగని రోజు లేదు. ఇప్పుడు బడ్జెట్‌లేదు అంటు సాకులు చెబుతున్నారు. ఈ రోజు వెళ్తే ఇది గ్రామ పంచాయతీ నుంచి మున్సిపల్ ఐపోతుంది ఇక మేము చేయాల్సింది మేమిలేదంటూ అధికారులు దురుసుగా సమాధానం చెబుతున్నారు. -తాళ్ళ జగదీశ్‌గౌడ్, గ్రామస్తుడు.

మ్యాన్‌హోల్‌నుంచి పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీరు

మౌలిక వసతులు కల్పిస్తాం

వెంకటాపురం డివిజన్ తిరుమలనగర్‌లో సీసీ రోడ్డును పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 6: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ అన్నారు. గురువారం తిరుమలనగర్, ప్రశాంతి ఎన్‌క్లేవ్‌లో రూ.8లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణపనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబితాకిశోర్ మాట్లాడుతూ అధికారులతో కాలనీలను సర్వే చేయించి అవసరమైన కాలనీల్లో రోడ్లు నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, అనిల్‌కిశోర్, సయ్యద్ మోసిన్, ప్రభాకర్, విజయ శేఖర్, ఈశ్వర్‌గౌడ్, వీరేష్, జమేదార్, సదానంద్, రాజు, నాయక్, తేజాబాయి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సీసీ పైపులైన్ పనుల్లో నాణ్యత పాటించాలి

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 6: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు.గురువారం డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్‌లో కొనసాగుతున్న ఆర్‌సీసీ పైపులైన్ నిర్మాణ పనులను ఆమె స్థానికులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతంనగర్ డివిజన్‌అభివృద్ధికి శక్తివంచన లేకుం డా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు మేకల రాముయాదవ్, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఎడ్యుకేషనల్ మేనేజింగ్ కమిటీ గౌరవ సభ్యుడిగా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

కీసర: రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ ఎడ్యుకేషనల్ మేనేజింగ్ కమిటీ గౌరవ సభ్యుడిగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, విల్లామేరి ఎడ్యుకేషనల్ ట్రస్టు జాయింట్ సెక్రటరీ చదవవాడ శ్రీనివాసరావులు ఎంపికయ్యారు.

వంతెనల నిర్మాణం పూర్తి చేస్తాం

నాచారంలో నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

రామంతాపూర్,ఫిబ్రవరి 6 : నాచారం పెద్ద వంతెనపై రెండు వంతెనల నిర్మాణం త్వరలో పూర్తి చేస్తామని కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ స్పష్టం చేశారు. గురువారం డివిజన్‌లో అధికారులతో కలిసి వారు పర్యటించారు.పెద్ద వంతెనపై 8 వంతెనలు ఉన్నాయని,అందులో6పూర్తిఅయినాయని, రెండు వంతెనలు త్వరలో పూరి చేస్తామని, ఇందులో అంబేద్కర్‌విగ్రహం వద్ద వంతెనకు రూ.90 లక్షల నిధులు మంజూ రు చేయించామన్నారు. ఎవరికి ఇబ్బందులు కలుగకుండా పదిమీటర్ల వెడల్పుతో విశాలమై వంతెన నిర్మాణం జరగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఈఈ నాగేందర్,డిఈ బాలకృష్ణ, నాయకులు ముత్యంరెడ్డి, విట్టల్‌యాదవ్, కట్టబుచ్చన్నగౌ డ్, భూపాల్‌రెడ్డి, ఎర్రంశ్రీనివాస్‌రెడ్డి,దాసరి కర్ణ, నర్సింగ్‌రావు, భాను, అశోక్,హరి, ప్రసాద్, రెబల్‌రాజు,షేక్‌రఫీక్, ఈశ్వర్,దానంకృష్ణ, మోహన్‌రెడ్డి, నాగరాజు, హరిబాబు, సావిత్రి,వర్క్‌ఇన్‌స్పెక్టర్‌విజయకుమార్ ఉన్నారు.

ఆదర్శకాలనీలో నమస్యలను పరిష్కరించాలి

పార్కు స్థలంలో ఆందోళన చేపడుతున్న కాలనీవాసులు, సీసీఎస్ ప్రతినిధులు

చర్లపల్లి, ఫిబ్రవరి 6: డివిజన్ పరిధిలోని ఆదర్శకాలనీలో నెలకొన్న నమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతనిధులు కృషి చేయాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి కోరారు. డివిజన్ పరిధిలోని ఆదర్శకాలనీలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం కాలనీవాసులతో కలిసి ఆయన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని పార్కు నిరూపయోగంగా మారడంతో అసాంఘిక కార్యకలపాలకు నిలయంగా మారిందన్నారు. డ్రైనేజీ పొంగిపొర్లుతున్నా అధికారులు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నర్సింహ వంశరాజు, ముత్తు వంశరాజ్, గంప కృష్ణ, యావపురం రవి, బీవీ. నర్సింహారెడ్డి, ఉపేందర్, సింగిరెడ్డి నర్సింహారెడ్డి, కంచుగట్ల రాము, చిట్టిబాబు, గిరి ,మహిళలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 6: సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి సూచించారు. మున్సిపల్ పరిధిలో కమర్షియల్ పన్నులు చెల్లించని చంద్రబాబు రావు, చంద్రశిరీష సంస్థలకు గురువారం కమిషనర్ సీల్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి యజమానులు ఇంటి పన్నులు చెల్లించాలని, లేని పక్షంలో సీల్ వేయడంతో పాటు తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎ.వెంకటేశం, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడలో ఇంటి పన్నులు చెల్లించని సంస్థలకు సీల్ వేస్తున్న కమిషనర్ నాగమణి, మేనేజర్ వెంకటేశం, సిబ్బంది



ఘట్‌కేసర్ పోస్టాఫీసులో ఉత్తరాలను పోస్టు చేస్తున్న శ్రీనివాస్ గౌడ్ తదితరులు

యువత చేతుల్లోనే 'గురుకుల్' భవిష్యత్

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6: ఉన్నతమైన ఆశయంతో ప్రారంభించబడిన గురుకుల్ కళాశాలకు భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని జనచైతన్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి సార శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పోస్టాఫీసు వద్ద గురుకుల్ కళాశాలకు పూర్వ వైభవం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ చేపట్టిన ఉత్తరాల ఉద్యమంలో భాగంగా గురువారం ఉత్తరాలను స్పీడ్ పోస్టు చేశారు. గురుకుల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, యువత చైతన్యవంతులై ఉత్తరాల ఉద్యమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్, వెంకటేశ్, ప్రేమ్ కుమార్, శశిధరన్, బాలకృష్ణ, వీరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు

ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్‌లో తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేస్తున్న రెడ్డి సంఘం నాయకులు

ఘట్‌కేసర్, జనవరి 6: వరంగల్‌లో జరిగిన బీసీ బహిరంగ సభలో రెడ్డీలపై అసభ్యకరంగా,అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఘట్‌కేసర్ రెడ్డి సంఘం నాయకులు గురువారం ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన బీసీ బహిరంగ సభలోరెడ్డీలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెడ్డి కులాన్ని బూతులు తిడుతూ రెడ్డి ప్రజలను కించపరుస్తూ అవహేళన చేసి అసభ్యకర పదజాలంతో రెడ్డి మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. తన ఆవేశ ప్రసంగం వల్ల తెలంగాణ రాష్ట్రం, ప్రపంచ దేశాల్లో ఉన్న రెడ్డీ సమాజిక ప్రజలు మానసికంగా ఆందోళనకు గురయ్యారన్నారు. రెడ్డి కులాన్ని దూషించటమే గాకుండా ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించినట్లు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో రెడ్డి సంఘం అధ్యక్షుడు కట్టా జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, డైరెక్టర్లు ధర్మారెడ్డి, రేసు లక్ష్మారెడ్డి,నాయకులు కొంతం రాంరెడ్డి, జైపాల్‌రెడ్డి, గడీల సంజీవరెడ్డి, శివ ప్రదీప్‌రెడ్డి, విక్రాంత్‌రెడ్డి, కందకట్ల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై విద్యార్థులకు పోలీసుల అవగాహన

పోచారం,ఫిబ్రవరి6: సామాజిక అంశాలపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పోలీసులు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప సింగారం,నారపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పోలీసు అధికారులు వెంకట్‌శ్రీను,రాములు నాయక్, ఏఎస్ఐ పి.శ్రీనివాస్ రావు,మహిళా ఏఎస్ఐ శ్రీమతి అనురాధ పాల్గొని చైల్డ్ లేబర్, బాండెడ్ లేబర్,బాలికలు,మహిళలపై జరుగుతున్న లైంగికవేధింపులు, బాల్య వివాహాలు ,బాలికలపై జరుగుతున్న వేధింపులు, లైంగిక దాడులు, వ్యభిచారం,విదేశాలకు మహిళలను తరలించడం , యాంటీ ,సైబర్ నేరాలు, రోడ్డు భద్రత,కొత్త చట్టాలు బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్,బీఎస్ఏలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేల ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి



రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేస్తున్న డాక్టర్ పుష్పజిత్.

శామీర్‌పేట, ఫిబ్రవరి 6 : స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా ఇక్రిశాట్-లారస్ ల్యాబ్ ప్రాజెక్ట్ అని శాస్త్రవేత్త వైద్యులు పుష్పజిత్ అన్నారు. ఇక్రిశాట్-లారస్ ల్యాబ్ ప్రాజెక్ట్ క్రింద సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వారివారి నేల ఆరోగ్యంపైఅవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులకు నేల ఆరోగ్య నివేదికలు సాయిల్ హెల్త్ కార్డు రూపంలో అందించబడ్డాయన్నారు. ఇది నేల సమతుల్యత పోషక స్థితి, సేంద్రియ కర్బన పదార్థం నిల్వలను పెంపొందించడం వంటి కీలక పరిస్థితులను సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్రిశాట్ ప్రతినిధి సీవి.రంగనాథ, రైతు సంఘ నాయకుడు సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వ్యవసాయ విస్తీరణ అధికారి రవి యాదవ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు తీరని అన్యాయం

శామీర్‌పేట: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన దానికి భిన్నంగా పాలకులు నిర్ణయాలు తీసుకోవడంతో బీసీ కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి డీజీ.నరేంద్రప్రసాద్‌గౌడ్ అన్నారు. కులగణన సర్వే ఆధారంగా రిజర్వేషన్ కల్పించి పార్లమెంటు,అసెంబ్లీలో ఆమోదించి జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. పాలకులపై బీసీలు పోరాటానికి సిద్ధంగా ఉండాన్నారు.

ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు

నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో కూల్చివేసిన అక్రమ నిర్మాణం

చర్లపల్లి డివిజన్ ఇందిరాగృహ కల్ప కాలనీకి వెళ్లే రోడ్డులోని అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న సిబ్బంది

చర్లపల్లి, ఫిబ్రవరి 6: కాప్రా మండలం పరిధిలోని ప్రభుత్వ స్థలాలను పరిరక్షించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ సుచరిత పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చిన్న చర్లపల్లి నుంచి ఇందిరాగృహ కల్ప కాలనీకి వెళ్లే రహదారి, పరిసర ప్రాంతాల్లో వెలసిన అక్రమ నిర్మాణాలపై సీసీఎస్ ఫిర్యాదు మేరకు గురువారం ఆమె అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈఈ సుధీర్, రెవిన్యూ సిబ్బందితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

కబ్జాకు యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు

కాప్రా: సర్కిల్ వంపుగూడ సర్వేనంబర్ 104లోని 30 చ.గుంటల స్థలం కబ్జా చేసేందుకు జరిగిన యత్నాన్ని విఫలం చేసినట్టు, దీనికి సంబంధించి నర్సింహారెడ్డి అనే వ్యక్తిపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయించనట్లు తహసీల్దార్ సుచరిత తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలమని బోర్డుతోపాటు ఫెన్సింగ్ పనులు కూడా జరు గుతున్నాయని ఆమె వివరించారు.

నాగారంలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

మేడ్చల్ కలెక్టరేట్: అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని నాగారం, రాంపల్లి పట్టణాల్లో నాలుగు అక్రమ నిర్మా ణాలను గురువారం మున్సిపల్ అధికారులకు కూల్చివేయిం చారు. కార్యక్రమంలో టీపీఎస్ శ్రీదేవి, వార్డు అధికారులు, బిల్‌కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వస్థలం చుట్టూ ఫెన్సింగ్ వేస్తున్న రెవెన్యూ సిబ్బంది

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పీర్జాదిగూడ, ఫిబ్రవరి 6: మేడిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి బుద్ధానగర్ 33/11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పీఅండ్‌టీ కాలనీ, బుద్ధానగర్ నగర్‌కాలనీ, మల్లికార్జున్‌నగర్ కాలనీతో పాటు వరంగల్ జాతీయ ప్రధాన రహదారిలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ హరినాథ్ తెలిపారు.

- **కీసర:** కీసర సబ్‌స్టేషన్ 11కేవీ కాదేవి ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కీసరగుట్ట, ఆశ్విత కళాశాల, మిషన్ భగీరథసేవ, అంకిరెడ్డిపల్లి ఎన్‌క్లేవ్ ఏరియాల్లో విద్యుత్ కోత విధిస్తున్నామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు.
- **రామంతాపూర్:** గ్రీన్ హిల్స్ ఫీడర్ పరిధిలో శుక్రవారం వీధినంబర్ 8లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు,అదే విధంగా వసంత్ విహార్ కాలనీలో లైన్ నంబర్ 1 నుంచి 12 వరకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు,అదే విధంగా గ్రీన్‌హిల్స్ కాలనీ, వివినగర్,స్నేహానగర్ వసంత్ విహార్ కాలనీలైన్ 13,14 బృందావన్ కాలనీకి సాయంత్రం 4 నుంచి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వి.గణేశ్ తెలిపారు.
- **జవహర్‌నగర్:** 11కేవీ మహంకాళి ఫీడర్ పరిధిలో మహంకాళి ఆలయం రోడ్డు, జ్యోతికాలనీ, బజరంగ్‌నగర్, సీపీఐ కాల నీ, రావినారాయణరెడ్డికాలనీ, వీకే ఎన్‌క్లేవ్, కల్యాణ్‌సులోచన, శ్రీరామ్‌కాలనీ, విఘ్నేశ్వరకాలనీ, భద్రయ్యవెంచర్, అదే విధం గా శివాజీనగర్ ఫీడర్‌లోని కేసీఆర్‌మార్కెట్,సంతోష్‌నగర్, సుక్కమ్మకాలనీ, శివాజీనగర్, సుభద్రమ్మకాలనీ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 11 నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బాలాజీనగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు తెలిపారు.
- **మల్లాపూర్:** మల్లాపూర్ సబ్‌స్టేషన్ 11కేవీ భవానీనగర్ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు, నర్సింహనగర్ 11కేవీ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటలవరకు, 11కేవీ లక్ష్మీనరసింహనగర్ ఫీడర్ పరిధిలోనికాలనీల్లో ఉదయం 11 నుంచి 11.30 గంటలవరకు, 11కేవీ అన్నపూర్ణ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ కే.నాగరాజు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

షేక్ దావత్(ఫైల్)

మేడ్చల్, ఫిబ్రవరి 6 : అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అత్వెల్లిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... నిజామాబాద్ జిల్లాకు చెందిన షేక్ దావత్(22) కుటుంబం అత్వెల్లికి బతుకుదెరువు బాటలో దాదాపు 20 ఏండ్ల క్రితం వలస వచ్చింది. అతడు భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. వారం రోజుల కిందట ఇంటి నుంచి బయటికి వచ్చి, తిరిగి ఇంటికి వెళ్లలేదు. అయితే గతంలో చాలా సార్లు అతడు ఇంట్లో చెప్పకుండా వెళ్లే అలవాటు ఉంది. అలా వెళ్లి కొన్ని రోజులు ఇంటికి తిరిగి వస్తుండటంతో కుటుంబ సభ్యులు అలాగే వస్తారని భావించారు. గురువారం ఉదయం అత్వెల్లిలో జాతీయ రహదారి పక్కన నిర్మాణంలో ఉన్న భవనంలో అతడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. మూడు రోజుల కింద షేక్ దావత్ మృతి చెందినట్టు భావిస్తున్నారు. ఆత్మహత్య చేసుకున్నాడా ? ప్రమాదశాత్తు చనిపోయాడా ? ఎవరైనా హత్య చేసి ఉంటారా? అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

10న అప్రెంటిస్, జాబ్ మేళా

మేడ్చల్, ఫిబ్రవరి 6 : ఈనెల 10వ తేదీన మేడ్చల్‌లో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో అప్రెంటిస్, జాబ్‌మేళా జరుగనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ హనుమాన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు జాబ్‌మేళా ప్రారంభమవుతుందన్నారు. మేఘా ఇంజినీరింగ్, ఫెనెస్టా, రాణే ఇంజిన్ వాల్వ్, రాక్‌వెల్, మహీంద్రా, మేథ ఇంజినీరింగ్ లాంటి కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. ఆయా కంపెనీల్లో 800 ఖాళీలను ఉన్నాయన్నారు. ఔత్సాహికులు 10, ఐటీఐ సర్టిఫికెట్లు, ఆధార్, పాన్‌కార్డు, ఖాతా పుస్తకాలతో పాటు 20 ప్రతులలతో జాబ్‌మేళాకు హాజరుకావాలని ఆయన సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

శామీర్‌పేట, ఫిబ్రవరి 6: రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...తూంకుంట మున్సిపాలిటీ అంతాయిపల్లి గ్రామానికి చెందిన గురువారం బత్తుల పెంటయ్య(69) రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా బిట్స్ పిలానీ కూడలి వద్ద కీసర వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన పెంటయ్యను హాస్పటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

కీసర, ఫిబ్రవరి 6: కీసరలో మొరుగు నవీన్ పేరిట క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని గుర్రం మల్లారెడ్డి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గుర్రం శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ టోర్నమెంట్‌లో విన్నర్‌లో ఈఎస్‌బీ టీంకు రూ.10వేలు, రన్నర్ తలైవాస్ టీంకు రూ.5వేలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుర్రం శ్రీధర్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో నేతలు చినింగని బాల్‌రాజ్, తుడుం శ్రీనివాస్, కుమార్, రాకేష్, ప్రవీన్, తిరుమల, డీజె సాయి, టోని, బాబు, కృష్ణ, బాలకృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రతికాలనీలో ఉద్యానవనాలు ఏర్పాటు చేస్తాం

చిలుకానగర్‌లో పార్కులో మ్యాప్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత, డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ

రామంతాపూర్,ఫిబ్రవరి 6 : ప్రతి కాలనీలో ఉద్యానవనాలు ఏర్పాటు చేస్తామని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ తెలిపారు. గురువారం ఎల్బీనగర్ జోన్ హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యలు చేపట్టిన అన్నపూర్ణను ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలో శాలువాతోఘనంగా సన్మానించారు. అనంతరం డివిజన్‌లోని రాఘవేంద్రానగర్,బాలాజీనగర్ ఎన్‌క్లేవ్, అజ్మత్‌నగర్ తదితర ప్రాం తాల్లో ఆమెతో కలిసి పర్యటించారు. డివిజన్‌లోని పార్కుల్లో బెంచీలు ,గజబోలు, వాకింగ్ ట్రాక్ ఓపెన్ జిమ్,పిల్లల ఆటపరికర